Registered No. HSE/49. [Price : Rs. 0.75 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 8 ] HYDERABAD, WEDNES DAY, MARCH 25, 2015.**

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th March, 2015.

L. A. BILL NO. 8 OF 2015.

A BILL FURTHER TO AMEND THE CONTRACT LABOUR (REGULATION AND ABOLITION) ACT, 1970 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.

Be it enacted by the Andhra Pradesh State Legislature in the Sixty-Sixth Year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Act, 2015. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 1. Central Act 37 of 1970.

2. In the Contract Labour (Regulation and Abolition) Act, 1970, in section 1, in sub-section (4), in clauses (a), (b) and the provisio thereunder, for the word "twenty" the word "fifty" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

Clauses (a) and (b) of sub-section (4) of section 1 of the Contract Labour (Regulation and Abolition) Act, 1970 provides that the Act shall apply to every establishment in which twenty or more workmen are employed or were employed on any day of preceding twelve months as contract labour. Similaryly, the said Act also applies to every contractor who employs or who employed on any day of the Preceding twelve months, twenty or more workmen.

Because of threshold limit, Principal employers while hiring personnel or procuring commodities from tiny and small entrepreneurs and petty contractors, find it difficult to execute contracts, as the small units face hardship in ensuring formalities under the Act. It has been observed that the lower limit either encourages non-compliance or restrict the engagement of required labour as per demand.

In order to provide more opportunity of employment and to facilitate employers of tiny and small units and petty contrators, it is proposed to enhance the above threshold limit from twenty to fifty workmen.

The Bill seeks to give effect to the above decisions.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment, Factories,
Youth & Sports, Skill Development and
Enterpreneurship.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment, Factories,
Youth & Sports, Skill Development and
Enterpreneurship.

# MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015, after it is passed by the Legislature of the State, may be submitted to the Governer to reserve the Bill for the consideration and assent of the President under Article 254(2) of the Constitution of India.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment, Factories,
Youth & Sports, Skill Development and
Enterpreneurship.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 8వ శాసనసభ బిల్లు

## కాంట్రాక్టు శ్రామికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) చట్టము, 1970ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును కాంట్రాక్టు శ్రామికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

1వ పరిచ్ఛేదము నకు సవరణ. 1970లోని 37వ కేంద్ర చట్టము.

2. కాంట్రాక్టు శ్రామికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) చట్టము, 1970 యొక్క 1వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (4) లోని ఖండములు (ఎ), (బి) మరియు దాని క్రింద గల వినాయింపులో, "ఇరవై" అను పదమునకు బదులుగా "యాభై" అను పదమును ఉంచవలెను.

## ఉద్దేశాలు – కారణాలు

పన్నెండు మాసములకు ముందు ఏదేని దినమున కాంట్రాక్టు శ్రామికులుగా 20 లేక అంతకంటే ఎక్కువమంది శ్రామికులను నియమించు లేదా నియమించిన ప్రతి సంస్థకు ఈ చట్టము వర్తిస్తుందని కాంట్రాక్టు శ్రామికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) చట్టము, 1970 యొక్క 1వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (4)లోని ఖండములు (ఎ) మరియు (బి) లు వీలుకల్పిస్తున్నవి. అదేవిధముగా, గడచిన పన్నెండు నెలలలో ఏదేని రోజున ఇరవై లేక అంతకంటే ఎక్కువ మంది శ్రామికులను నియమించు లేదా నియమించిన ప్రతి కాంట్రాక్టరుకు కూడా సదరు చట్టము వర్తిస్తుంది.

ప్రారంభపు పరిమితి కారణంగా, ఈ చట్టము క్రింద చిన్న తరహా యూనిట్ల లాంఛనాలను సమకూర్చేటట్టు చూడటంలో ఇక్కట్లను ఎదుర్కొంటున్నందున, లఘు, చిన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరియు చిల్లర కాంట్రాక్టర్ల నుండి ముఖ్య యజమానులు సిబ్బందిని కిరాయికి తీసుకునేటప్పుడు లేదా వస్తువులను సేకరించేటప్పుడు కాంట్రాక్టులను అమలు చేయటానికి ఇబ్బందులు పడుతున్నారు. డిమాండు ప్రకారం, కనిష్ట పరిమితి అపేక్షితమైన శ్రామికుల ఒప్పందమును పాటించకపోవడాన్ని ప్రోత్సహించడంగాని, కట్టుబాట్లు చేయడం గాని చేస్తుందని అభిప్రాయపడడమైనది.

లఘు, చిన్నతరహా యూనిట్ల యజమానులకు, చిల్లర కాంట్రాక్టర్లకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పింపజేయడానికి, వారికి సౌలభ్యం కల్పించడానికి వీలుగా, పైన పేర్కొన్న ప్రారంభపు పరిమితిని ఇరవై నుంచి యాభైమంది శ్రామికులకు పెంచవలయునని ప్రతిపాదించడమైనది.

ఈ బిల్లుపై నిర్ణయములను అమలు చేయుటకు ఉద్దేశించినది.

**కె. అచ్చెన్నాయుడు,**
కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనను జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వమునకు ప్రాధికారము నిచ్చుచున్నది.

అట్లు జారీ చేసిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

కె. అచ్చెన్నాయుడు,
కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

కాంట్రాక్టు శ్రామికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2015ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము బిల్లును ప్రత్యేకించుటకు గవర్నరుకు సమర్పించవలెను.

**కె. అచ్చెన్నాయుడు,**
కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly
Printing Press, Hyderabad.